# యెషయా 4వ అధ్యాయము

ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టుకొని–మేము మా అన్నమే తిందుము మా వస్త్రములే
కట్టుకొందుమునీ పేరుమాత్రము మాకు పెట్టి నింద తీసివేయుమని చెప్పుదురు
2 ఆ దినమున యెహోవా చిగురు మహిమయు భూషణమగును. ఇశ్రాయేలులో తప్పించుకొనినవారికి
భూమిపంట అతిశయాస్పదముగాను శుభలక్షణముగాను ఉండును
3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడినవానికి అనగా జీవము పొందుటకై
యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు
4 తీర్పు తీర్చు ఆత్మవలనను దహించు ఆత్మవలనను ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషమును
కడిగివేయునప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్యనుండి తీసివేసి దాని
శుద్ధిచేయునప్పుడు
5 సీయోను కొండలోని ప్రతినివాస స్థలముమీదను దాని ఉత్సవ సంఘములమీదను, పగలు
మేఘధూమములను రాత్రి అగ్నిజ్వాలా ప్రకాశమును యెహోవా కలుగజేయును. మహిమ అంతటిమీద
వితానముండును
6 పగలు ఎండకు నీడగాను గాలివానకు ఆశ్రయముగాను చాటుగాను పర్ణశాల యొకటి యుండును

# Isaiah 4

1 And in that day seven women shall take hold of one man, saying, We will eat our own bread, and wear our own apparel: only let us be called by thy name, to take away our reproach.

2 In that day shall the branch of the LORD be beautiful and glorious, and the fruit of the earth shall be excellent and comely for them that are escaped of Israel.

3 And it shall come to pass, that he that is left in Zion, and he that remaineth in Jerusalem, shall be called holy, even every one that is written among the living in Jerusalem:

4 When the Lord shall have washed away the filth of the daughters of Zion, and shall have purged the blood of Jerusalem from the midst thereof by the spirit of judgment, and by the spirit of burning.

5 And the LORD will create upon every dwelling place of mount Zion, and upon her assemblies, a cloud and smoke by day, and the shining of a flaming fire by night: for upon all the glory shall be a defence.

6 And there shall be a tabernacle for a shadow in the day time from the heat, and for a place of refuge, and for a covert from storm and from rain.